రామకృష్ణా సినీ స్టూడియోస్

సమర్పించు



వేంకటేశ్వర కళ్యాణం

వర్ణ చిత్రం

కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం: యన్.టి.రామారావు బి.ఏ.,

తారాగణం

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ డా|| ఎన్. టి. రామారావు	జయప్రద
గుమ్మడి వెంకటేశ్వరరావు	జయసుధ
కె. సత్యనారాయణ	అంజలీదేవి
అల్లు రామలింగయ్య	సంగీత
మిక్కిలినేని	పుష్పలత
ధూళిపాళ	రమాప్రభ
ముక్కామల	విజయభాను
కాశీనాథ్	మంజుభార్గవి
అర్జా జనార్ధనరావు	సరళ
ఎస్. బాలక్రిష్ణ	మాలతి

చలపతిరావు, శ్రీహరి, మోదుకూరి సత్యం, రణధీర్,
పొట్టిప్రసాద్, రామ్‌బాబు, శ్యామ్‌బాబు,
తిరుపతినాయుడు, రామరాయలు

కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకుడు :

డా|| యన్. టి. రామారావు B. A.

ఉక్కుపిడుగు

మాటలు	డి. వి. నరసరాజు
పాటలు	డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి, కొసరాజు, డా॥ సి. నారాయణరెడ్డి
సంగీతం	పెండ్యాల నాగేశ్వరరావు
నేపథ్యగానం	పి. సుశీల, యల్. ఆర్. ఈశ్వరి, బి. గోపాలకృష్ణ, పి. బి. శ్రీనివాస్, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రమేష్, రామకృష్ణ, నరసింహం, మహమ్మద్ రఫి.
ఆర్టుడైరక్టర్	కె. నాగేశ్వరరావు
సినిమాటోగ్రాఫర్	ఎస్. మోహన్‌కృష్ణ
డైరక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి	ఎమ్. ఎ. రహమాన్.
ఎడిటర్	జి. డి. జోషి
సౌండ్ రికార్డిస్టు	వి. మహాజన్, పి. వి. కోటేశ్వరరావు
డాన్సు డైరక్టర్	వెంపటి సత్యమ్
ప్రొడక్షన్ కంట్రోలర్	ఎస్. హరికృష్ణ
స్టూడియో	రామకృష్ణా సినీస్టూడియోస్, హైదరాబాద్
లేబరేటరీ	జెమిని కలర్ లేబరేటరీ
పబ్లిసిటీ	విజయా పబ్లిసిటీస్, విజయవాడ

డిస్ట్రిబ్యూటర్స్

ఆంధ్ర : విజయా పిక్చర్స్, విజయవాడ

నైజాం : శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్, సికింద్రాబాదు

సీడెడ్ : శ్రీ బాలాజీ పిక్చర్స్, గుంతకల్

శ్రీ గాయత్రి ప్రెస్, విజయవాడ-11 ఫోన్ : 77064

—: కథా సంగ్రహం :—

ద్వాపరమున శ్రీ కృష్ణ పరమాత్మ అవతారమును చాలించినాడు కలియుగమున భూలోకములో కలి ప్రవేశించినాడు. కలి ప్రభావితులైన మానవులు దుష్ట కర్మలకులోనై ధర్మచ్యుతులగుచున్నారు. అట్టి పాపులను కైవల్య ప్రాప్తి అను చేసి, ధర్మమును పునరుద్ధరించుటకై వెలసిన ఆదిమూర్తి శ్రీ మహావిష్ణువు కళ్యాణ గాథయే యిది.

త్రేతా యుగమున శ్రీ రామావతార కాలమున మాయ సీతగా రావణుని వద్దనున్న వేదవతి తనను పరిణయమాడుమని ప్రార్థింపగా స్వామి "తాను ఏకపత్నీ వ్రతుడనని, ఆమె కోరిక కలియుగమున తీర్చగలనని" వేదవతికి వరమిచ్చినాడు.

ఆ తరువాత ద్వాపర యుగమున శ్రీ కృష్ణావతార కాలములో తనవిత ఎనిమిది పెండ్లిండ్లు చేసుకున్నప్పుడు ఒక పెళ్ళికూడా తన చేతిమీదుగా జరుగలేదని యశోదకు ఒక పెద్ద కొరత వుండేది. అది కలియుగములో తీర్చగలనని స్వామి యశోదమ్మకు వరమిచ్చినాడు. ఈ వరముల ప్రభావమే, కలి ప్రభావమే శ్రీ వేంకటేశ్వర స్వామి అవతారమునకు నాంది.

వేదవతి ఆకాశరాజు కుమార్తె పద్మావతిగా అవతరించినది. అలనాటి యశోదమ్మ సాధ్వీ వకుళగా జననమందినది.

భూలోకమున ధర్మము నుద్ధరించుటకై భృగుమహర్షి ఒక యాగమును సంకల్పించినాడు. హవిర్భోక్తగా త్రిమూర్తులలో ఒకరిని నిర్ణయించవలెనని అనుకున్నాడు. అహంభావియైన అతనికి గర్వభంగ మొనరించుటకు నారద మహర్షి "త్రిమూర్తులు భాగ్యవిధేయులు కాని భక్త విధేయులు కారని, వారు హవిర్భాగ స్వీకరణకు రారని" భృగుమహర్షితో పందెము వేసినాడు. అతని ద్వేషబుద్ధిని గ్రహించిన బ్రహ్మ పరమేశ్వరులు అతని ప్రార్థనను పెడచెవిని పెట్టినారు. దానికి కినిసిన

భృగుమహర్షి వారిరువురకు శాపమిచ్చి విష్ణులోకానికి వెళ్ళినాడు. అజ్ఞానాంధకారమునుండి ఆ మహర్షిని తొలగింపదలచిన శ్రీ మహావిష్ణువు అతని రాకను చూసీచూడనట్లు నటించినాడు. దానికి కినిసిన భృగువు ఒళ్ళు పై తెలియని ఆవేశముతో లక్ష్మీ నివాస క్షేత్రమైన శ్రీ మహావిష్ణువు వక్షస్థలమును కాలితో తన్నినాడు. ఆ మహర్షి ప్రల్లదనమునకు కారణమైన మూడవ నేత్రము అతని పాదమున నుండుట ఎరిగిన ఆదిదేవుడు అతనిని ఆశీనుని చేసి పాదసేవ కుపక్రమించినాడు. అది చూచిన లక్ష్మి కినిసి దుఃఖముతో తన మందిరమునకు వెడలిపోయినది. పాదసేవ చేయుచున్నట్లు నటించుచున్న మహావిష్ణువు ఆ భృగు మహర్షి పాదమందలి మూడవ నేత్రమును చిదిమివేసినాడు దానితో భృగుమహర్షి అజ్ఞానమంతయూ పటాపంచలవగా, తాను చేసిన పొరబాటునకు ఆదిదేవుని పాదములపై బడి, పశ్చాత్తాపుడై వెడలిపోయినాడు

తన సతీమణి లక్ష్మీదేవి శోక నివారణకు ఎంత ప్రయత్నించిననూ ఆమె వినక తన పవిత్ర క్షేత్రమైన శ్రీవారి వక్షస్థలమును ఒక పాపి పాదధూళితో కలుషితము చేయగా అతనిని శిక్షింపక మాని పాదసేవలు చేసి తనను చిన్నబుచ్చినారని లక్ష్మీదేవి వైకుంఠమును వీడి వెడలి పోయినది. ఆమెను వెదకుచూ స్వామి భూలోకమును చేరినాడు. భర్తపై అలిగిన ఆదిలక్ష్మి తన పుట్టినింటికి వెడలినది. భూలోకమున పంచభూతముల ప్రభావమునకు లోనై తన దివ్యాకృతిని వదలి మానవాకృతిని పొందిన శ్రీ మహావిష్ణువు ఆకలి దప్పులకు శోషిల్లినాడు. ఆ స్వామి తాపము తీర్చుటకై పరమేశ్వర పరబ్రహ్మ లిరువురూ గోవత్సములై వచ్చి స్వామి దప్పికను

తీర్చినారు. పశువులను వెదకుచూ వచ్చిన భారతీ పార్వతులు గోవత్స రూపములనున్న తమ భర్తలను. వారి ఆదేశానుసారము ఆ రాజ్యపాలు చోళరాజునకు అప్పగించినారు. అతడు వాటిని తన పశువుల శాలాధ్యక్షుడగు గోపన్నకు అప్పగించినాడు. దినదినమూ స్వామికి పాలిచ్చుచున్న ఆవు పాలు ఇచ్చుట లేదని గ్రహించిన గోపయ్య ఒకనాడు ఆ ఆవును అనుసరించినాడు. అది పుట్టమీదకి ఎక్కి స్వామికి పాలు నివేదించుట చూచినాడు. ఉగ్రుడై కర్రతో మోదినాడు. ఆ దెబ్బ [illegible] గోమాతకు తగులక, పుట్టలో నున్న స్వామికి తగిలినది. గోపయ్య చేసిన దుష్కృత్యమునకు గాను అతని దృష్టిపోయినది. స్వామి ఒకసారి ఆవేదనతో "అమ్మా" అనినాడు. వకుళాదేవి దానిని ఆలకించినది. "ఎవరు నాయనా" అన్నది. "ఎవరూ లేనివాడ" నన్నాడు. తన ఆశ్రమంలో వుండి పొమ్మన్నది. బిడ్డలు లేని తనకు ఆ భాగ్యము ప్రసాదించమన్నది. స్వామి చిరునవ్వుతో అంగీకరించినాడు. వకుళ ఆనందముతో "శ్రీనివాసా" యని పిలిచినది. స్వామి ఉద్వేగముతో "అమ్మా" అని ఆమె ఆశ్రమమున చేరినాడు.

వసంతోత్సవ మగ్నురాలైన పద్మావతీదేవికి శ్రీరామచంద్రమూర్తి ఆకృతితో శ్రీనివాసుడుగా స్వామి దర్శించినాడు. పూర్వజన్మ ప్రతిజ్ఞానుసారం ఆ స్వామిని తప్ప వేరెవరిని వివాహమాడనని ఆమె మంకుపట్టు పట్టినది. చేయునదిలేక ఆకాశరాజు తనకుమార్తె పద్మావతిని శ్రీనివాసునకిచ్చి కళ్యాణము చేయ నిశ్చయించినాడు. కుబేరుడు వివాహ ఖర్చుల నిమిత్తము అప్పుగా ఇచ్చిన ధనముతో శ్రీనివాసుడు పద్మావతీదేవిని అతి వైభవముగా పరిణయము మాడినాడు ఈ వార్త నారదుని ద్వారా

విని న శ్రీమహాలక్ష్మి భూలోకమునకు వచ్చి పద్మావతీ శ్రీనివాసుల ప్రణయమును కన్నులారా చూచినది. సవతుల పోరుతో స్వామి నలిగిపోయినాడు. శ్రీమహాలక్ష్మి వాక్ ప్రభావముచే స్వామి శిల రూపమును దాల్చినాడు. పుత్రవియోగమున విలపించు వకుళ స్వామి కరుణా కటాక్షముతో పూలమాలయై శ్రీవారి కంఠము అలంకరించినది. ఆవేదనతో తల్లడిల్లి పద్మావతి స్వామిసన్నిధిని శిలాకృతి దాల్చినది. ఈ విషాదాంతమునకు తానే కారణమని గ్రహించినలక్ష్మి తనువు చాలించుటకై నీట దూకినది. పద్మముపై తానాడు పసిపిల్లగా అవతరించినది. ఆ నాటి వెన్నెల వాహ్యాళికి వచ్చిన నవాబునకు దక్కి అతని ఇంట బీబీనాంచారిగా పరిఢవిల్లినది. తనను నిఖా చేసుకొనగోరు సేనాపతి దుల్లాఖాన్ బారినుండి రక్షింపమని స్వామిని ఆకర్షించినది. ఆమె ప్రార్థన విని అనుగ్రహించుటకై స్వామి వేంకటాచలమునుండి దిగి వచ్చినాడు. తాను కలియుగాంతము వరకూ మానవుల పాపముల బాపుటకై భూలోకముననే వుండవలెనని చెప్పగా, ఆమె ఆవేదనతో "మరి నేనెక్కడుండను స్వామీ" అనినది. "నీస్థానము నీదేనని" స్వామి నాంచారమ్మను తన వక్షస్థలమున నిలుపుకొని వేంకటాచలమునకు తరలి పోయినాడు. ఇదీ యీనాటి తిరుపతి క్షేత్రమహిమ. లక్ష్మి పద్మావతులను తన వక్షస్థలమున నిలుపుకున్న శ్రీ వేంకటేశ్వరస్వామి యీనాటి ఇహలోకపు ప్రత్యక్షదైవము. ఇది స్వామి అవతార కళ్యాణ గాథ. శ్రీవారి అనుగ్రహభాగ్యము పొందిన బాలాజీ మహాభక్తుల దివ్యగాథ. ఎందరెందరి పాపములనో, తాపములనో తీర్చి, కనికరించి కటాక్షించుస్వామి శ్రీ వేంకటాచలపతి భక్తిగాథ! ముక్తి గాథ!!

పాటలు - పద్యములు

శ్లోకం

పాడినవారు : రామకృష్ణ

వేంకటాద్రి సమం స్థానం
బ్రహ్మాండే నాస్తి కించన
వేంకటేశ సమోదేవో
నభూతో న భవిష్యతి
కృతేతు నారసింహో
భూతో త్రేతయాం రఘునందనః
ద్వాపరే వాసుదేవశ్చ
కలౌ వేంకట నాయకః
శ్రీ వేంకటాచలాధీశం
శ్రియాధ్యాసిత వక్షసం
శ్రిత చేతన మందారం
శ్రీనివాస మహం భజే.

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు : రమేష్

1

అతడు : నారాయణ... శ్రీమన్నారాయణ
అంతా నీ లీల ఓ నాయనా
మా నాయనకే నాయనా... ॥నారాయణ॥

పాలసంద్రం... పడకటిల్లంట
ఆదిశేషయ్యే దూది పరుపంట
అవ్వ సిరిసి అడుగుతో త్రేనంట
తాతా... ఈ సుఖమెవరికి కలదంట .. ॥నారాయణ॥

జగదీశుడవని నిన్నంటారు
జగడాల మారని నన్నంటారు
ఇద్దరముంటామే ప్రతికథలోన
ఎందుకు నిందలు నా ఒకరిపైన... ||నారాయణ||

వేయని వేషాలు వేసినావంట
ఆడని నాటకం లేనే లేదంట
ఈ భాగవతము అపుడే తీరిందా
ఏ వేషం కడతావో ఎపుడో గోవిందా... ||నారాయణ||

రచన ; పాడినవారు ;
దేవులపల్లి కృష్ణశాస్త్రి **2** పి. సుశీల, బాలసుబ్రహ్మణ్యం

ఆమె ; ఇది నా హృదయం
అతడు ; ఇది నీ నిలయం
ఆమె : ఇది సురముని యోగీశ్వరుల చూపులకు అందని
ఆనందనిలయం ||ఇది నా||

అతడు : ఇది నా శ్రీనివాసం
ఆమె : ఇది నా రాణివాసం
అతడు : నాపై నీకింత అనురాగమా
ఆమె : నాపై నీకింత ఆదరమా
అతడు : ఇది నా ప్రణయడోల

ఆమె : ఇది నా ప్రభువు లీల ||ఇది నా||
ఆమె : ఎల్ల లోకములు ఏలే వారికి
ఈ దాడా... జోడా... ఈ సిరి
అతడు : నికుంజీ వృతిలో విభువక్షస్థలి
పదిలి చేయు నా దేవేరి...
ఆమె : ఇది నా భాగ్యం
అతడు : ఇది మన భోగం...... ||ఇది నా||

రచన : కొసరాజు

3

పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎల్.ఆర్. ఈశ్వరి,

ఆమె : అరెరెరెరె ..
అయిపోయిందె పోయింది
ఆహా .. మామపని ఈ దెబ్బతో అయిపోయింది
ఆడది ఇట్టంటేనే అదిరిపోయాడు-
గాలిపటంలాగ క్రింద వాలిపోయాడు-

అతడు : అరెరెరెరె...
ఏమయ్యిందేమయ్యింది
ఈ మామపని ఎప్పటల్లె గట్టిగ వుంది
కిందపడ్డా- మీదపడ్డా మొనగాడినే
మూతిమీద మీసమున్న మొనగాడినే...

ఆమె : ఓరబ్బో తేచాడు మొగపురుసుడు
బడాయికి ముందుగా పుట్టొచ్చాడు
యీలాటి యీరుడు-పూటకి సతకాయుడు
యీ కోతలారాయుడు ఏమయ్యాడు
కళ్ళు తేలేసి పట్టి కరుసుకున్నాడు-

అతడు : ఏమీ కాలేదు. నువ్వు నుంచోని సూడు-అన్నీ సరిపోతాయి

అతడు : బంతిలాంటి పిల్లచెయ్యి పైన బడితే
ఎంత మొగాడైన సిటు జారిపోతాడు

ఆమె : ఓస్ అట్టాగా...?

అతడు : సిగ్గుపోటు తగిలి, నాకు పులకింత కలిగి
ఆడాటుగా పిల్లిమొగ్గ వేశానే-
ఆ వరస కొస్తే అల్లాటప్పా వణ్ణికాదే... ||ఏమ||

ఆమె : ఓ మావోయ్ ..
ఏంతమో ఏలటిం సూత్తుంటావు ..
ఆహా.. వొళ్ళిరుసుకోని లొట్టలేత్తుంటావు...

అతడు : ఏ పిల్లా...
నా చిలకమ్మక్కా గిలకా-
నా రాజ నిమ్మలపండు
నా బుజీ... నాబుజ్జీ . రావే... ఇటురావే
నీ కోకరంగు సూసి ఆ రైక పొంగు సూసి
నవ్వు కసిరినా... ఇసిరినా .. ఓర్చుకుంటానే
ముద్దాడి నాబుద్ధి తీర్చుకుంటానే... ॥అయిసో॥

రచన : పాడినవారు :
దేవులపల్లి కృష్ణశాస్త్రి **4** పి. సుశీల

ఆమె : ఈ పల్లె ప్రేమపల్లె
ఈ ఇల్లు నీ ఇల్లె
ఇదిగో నీ తల్లి
ఏది . . అమ్మా... అమ్మా... అను మళ్లీ... మళ్లీ ॥ ఈ పల్లె॥

ఆమె : నల్లమబ్బు మేయి సొగసులూ
పుల్లకలువల నయనాలూ
మల్లెపూవు చిరునవ్వులూ
ఏమి... మళ్లీ... మళ్లీ... అమ్మా... అమ్మా
అనుమళ్లీ... మళ్లీ... ॥ఈపల్లె॥

ఆమె : తోటను ! తోటను ! ఓటను!
చీటికి మాటికి కోపించనులే
ఉట్టిపై పాలూ... ఓంగిత అన్నావి
ఓర పించము... ముళ్లీ... ఉన్నావి
ఏది.. అమ్మా ...అమ్మా... అనుమళ్ళీ.. మళ్ళీ... ॥ఈపల్లె॥

ఆమె : నంద నందనా - గో గోపి బృందావన
గోవిందా...
నా ముందా నీ వాగుడు మాటలు
పిండా ? నీకే ఓలిపి వేస్తలు... పల్లె॥

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

5

పాడినవారు : పి. సుశీల, విజయలక్ష్మి, కోరస్

బృందం : వేసింది గున్నమావి గుబురు
రేపింది కన్నెవయసు గుబులు
ఆ గుబురులో వసంతం గుడి చూపింది
ఆ గుబులుతో పడుచుదనం పైట జారింది—
కాముడు కాముడూ పల్లో కాముడు కాముడూ
పిల్లో కాముడు కాముడూ పల్లో కాముడూ కాముడూ

ఆమె : ఎవతే ఎవతే ఎవతే ఎవతే

ఆమె : ఎవతే కాముడూ ఎక్కడి వాడే
ఏమీ ఎలా ఎలా వుంటాడే ?

ఆమె : వడి వడి పెదవిలో
తడబడు పైటలో
గడసరి చూపులో వుంటాడే
వేసేవి విరిబాణం. — తీసేవి సుడి ప్రాణం
బయిలా అలుసా ఆడో వింతతపిలే ॥వేసింది॥

ఆమె : నిన్నా కన్నా కలసింతంతే
ఎన్నో ముడుకు మురుకు మొక్కులు
వొళ్ళా వొళ్ళా వొతసిందనే
ఏవో తీపి తీపి గుబులు
వల్లని సెగలాయె అల్లరి మొలకలాయె
అయినా జాణా అదో వింతవిసుకునే ॥వేసింది॥

రచన :
డా. సి. నారాయణరెడ్డి

6

పాడినవారు :
పి. సుశీల
ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం,

చిలుక : పద్మావతి శ్రీనివాసుడు
పద్మావతి శ్రీనివాసుడు
పద్మావతి శ్రీనివాసుడు

ఆమె : ఆ తొలిచూపే .. కలగా తోచెననీ
ఆ ప్రతిరేయీ . , కథలుగ నిలిచెననీ
చెప్పవే చిలకమ్మా ఆ స్వామితో
చెప్పవే చిలకమ్మా నా స్వామితో..

ఆమె : చిరుగాలి కెంత చొరవ .. చెంగు దిగలాగెననీ
వెన్నెలల కెంత తెగువ .. వేగించ సాగెననీ
మేలుకువలోనే ఏవో తెలియని పలవరింతలాయెననీ
చెప్పవే చిలకమ్మా ఆ స్వామితో
చెప్పవే చిలకమ్మా నా స్వామితో...

చిలుక : మేలుకువలోనే ఏవో తెలియని పలవరింపులాయెననీ
చెప్పవే చిలకమ్మా నా స్వామితో

అతడు : ఆ తొలిచూపే . కలగానే కాదనీ
ఆ చెలితలపే . నా ఆయువుమాయెననీ
చెప్పవే చిలకమ్మా మీ దేవితో
చెప్పవే చిలకమ్మా నా దేవితో

అతడు : మనసైన వారినీ . క్షణమైన మరువననీ
నను తలచువారినీ... ఏనాడు విడువననీ
కమ్మని చూపుల కలయికలోనే
సమ్మతింపు లాయెననీ
చెప్పవే చిలకమ్మా మీ దేవితో
చెప్పవే చిలకమ్మా నా దేవితో

చిలుక : కమ్మని చూపుల కలయికతోనే
సమ్మతింపు లాయెనని
చెప్పవే చిలకమ్మా నా దేవితో...

రచన : పాడినవారు :
డా॥ సి. నారాయణరెడ్డి 7 పి. సుశీల, బృందం

బృందం పోయిరావే చిట్టితల్లీ చల్లగా
పుట్టినింటికి పేరుగా మెట్టినింటికి వెలుగుగా
పోయిరావే చిట్టితల్లీ చల్లగా

ఆమె : కోటి జన్మల పుణ్యమే నువు
కోరుకున్న మగడు దొరికెను
ఓ చెలీ నీ భాగ్యమే
పురుషోత్తముడు నీతోడు నడిచెను

బృందం : మా కళ్ళు నిండుగా నీ పసుపు కుంకుమ పండగా
పోయిరావే చిట్టితల్లీ చల్లగా

ఆమె : ఎండ కన్నెరుగనిది అభము శుభము తెలియనిది
ఎంత జాలిమి నేలుకొందువో కొత్తకోడలిని
అమ్మవైనా, అత్తవైనా అన్నీ నీవే ఓ వదినా ॥పోయిరావే॥

బృందం : రావమ్మా రావమ్మా ఓ రాచబొమ్మా
మా ఇంట అడుగిడిన మహాలక్ష్మివమ్మా—

ఆమె : ఇది చిన్న మునిపల్లెయైనా
నీకు ఏలోటు రానీయమమ్మా
మా శ్రీనివాసునికి సిరివై
ఆనందాలు కురిసే తొలకరివై
ఎల్లలోకములు మెచ్చగా
వర్ధిల్లవమ్మా పచ్చగా ॥రావమ్మా॥

రచన : పాడినవారు

డా. సి నారాయణరెడ్డి **8** పి. సుశీల

ఆమె : ఏనాడు పొందని వరమో
ఈనాడు అందిన ఫలము
జగమేలే స్వామితోనే
ఏడడుగుల నడిచే భాగ్యము ... ॥ఏనాడు॥

అతడు : నీ మనసే పారిజాతమై
నా పదములవాలిన వేళ
నీ పిలుపే ఆత్మగీతమై
నా మదిలో మ్రోగిన వేళ
నిన్ను చేరుకున్నాను
నీ వాడనైనాను ॥ఏనాడు॥

ఆమె : ఇంతటి మధురానుభూతి
ఏ జన్మకు కలుగదేమో
అతడు : ఎరుగని ఏ జన్మలోనో
అడిగిన వరమిదేనేమో

ఆమె : ఎంత దివ్య లాలన
అతడు : ఇదే హృదయ పాలన ॥ఏనాడు॥

రచన : పాడినవారు

దేవులపల్లి కృష్ణశాస్త్రి **9** పి. సుశీల

ఆమె : ప్రభూ ఓ ప్రభూ
నావైనా నావు – ప్రభూ
రమ్మని అయినా అనవు
నా పిలుపే నీకింతదా
నీ తలపే నాపై మరలదా ॥ప్రభూ॥

ఆమె : నీ హృదయం నా నిలయమని
అన్యులకందని ఆలయమని
ఎన్నో తీయని బాసలు
ఎన్నెన్నో చల్లని మాటలు
ఏవో మదిలో మెదలు
ఇవి వీడని తలపులు ||ప్రభూ||

ఆమె : అవి దూరదూర స్మృతులేనా
అవి మధుర మధుర స్వప్నాలేనా
ఆ పారిజాత సమపరిమళాలు
ఆ వసంత వికాస సౌరభాలు
ఏది నా శ్రీనివాసం
ఏది నా రాణివాసం
ఏది నా ప్రణయడోల
ఇదా నా ప్రభువు లీల

రచన : పాడినవారు
డా॥ సి. నారాయణరెడ్డి 11 మహమ్మద్ రఫీ

అతడు యా అల్లా యా ఖుదా
హే భగవాన్ ఓ వేంకటేశా
దేవుడు ఒకడే – ఆ దైవం ఒకటే
"అల్లా" హే భగవాన్ ||దేవుడు||

అతడు : మక్కావైపు తిరిగి నమాజ చేసినా
ఏడుకొండలెక్కి – ఏ పూజలు చేసినా

అమీరైనా గరీబైనా

ఖురాన్లైనా పురాణమైనా

అన్ని దారులక్కడికే ఆ దేవుని సన్నిధికే

అల్లా హే భగవాన్ ॥దేవుడు॥

అతడు : కమ్ముకున్న కంటి పొరలు కరిగిపోతే

కట్టుకున్న మాయ తెరలు తొలగిపోతే

రాతిలోన కోతిలోన

పుట్టలోన మనిషిలోన

అంతట అగుపించేది ఆ దేవుని వెలుగంతే

అల్లా హే భగవాన్

అల్లా యా ఖుదా

హే భగవాన్, ఓ దేవా

దేవదేవ దేవదేవ దేవదేవ

రచన : పాడినవారు :

డా॥ సి. నారాయణరెడ్డి **11** బాలసుబ్రహ్మణ్యం

అతడు : ఎంత మధురం నీ నామం

ఎంత మోహనం నీ రూపం

ఎంత చూసినా తనివి తీరదే

ఎంత వేడినా వేళ చాలదే

శ్రీనివాసా చిద్విలాసా

తిరుమలేశా వెంకటేశా ॥ఎంత॥

చరణం : నీ చరణ కమలమంటీ
నా చూపు తిరిగి రాదే
నీ మోము వెలుగు దాటీ
నా మనసు మరలి పోదే
పేరాయనా స్వామీ పరాకింతువా ఏమీ
ఈ కోవెలే నా ఇల్లయితే ఇక్కడే నేనుండి పోతే
శ్రీనివాసా చిద్విలాసా
తిరుమలేశా వెంకటేశా ||ఎంత||

చరణం : కలియుగములోన కనిపించు దైవం నీవే
కో అన్న వారికి కొంగు బంగారం నీవే
నీ దర్శనానికి ఈ అడ్డులేమిటి
నేను చేరలేను స్వామి నీవైన దిగిరావేమీ
ఏడుకొండలవాడా వడ్డీ కాసులవాడా
ఆపద మొక్కులవాడా అలివేలు మంగా సమేత
శ్రీ వెంకటేశా శ్రీ శ్రీనివాసా ||ఎంత||

పద్యములు

రచన : 1 పాడినవారు

డి.వి. నరసరాజు రామకృష్ణ

అతడు : ఎవ్వరులేరు నాకు .. యెల్లర కేనుండు
ఒంటివాడ ... చుట్టమొకడు లేడు
తొల్లిసిరియు కలదు .. తొలగె నేడదియును
వుండు చోటు.., పడుకొందుచోటు..

రచన : 2 పాడినవారు
టి.వి. నరసరాజు పి. సుశీల

ఆమె : కలయో వైష్ణవ మాయయో
ఇతర సంకల్పార్థమో .. సత్యమో
తెలియన్నేరక యున్నదాననో .. యశోదా దేవిగానో
పరస్థలమో. బాలకుడెంత .. యీతని ముఖస్థంబై అజాండంబు
ప్రజ్వలమై యుండుటకేమి హేతువో .. మహాశ్చర్యంబు
చింతింపగన్ ..

3 పాడినవారు
రామకృష్ణ, రమేష్
పి. బి. శ్రీనివాస్, నరసింహం

బృందం : కౌసల్యా సుప్రజా రామా
పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూలా
కర్తవ్యం దైవమాహ్నికం

4 పాడినవారు : సుశీల

ఆమె : శ్రీమన్ కృపా జలనిధే
కృత సర్వలోక సర్వజ్ఞ శక్త
నతవత్సలా సర్వశేషిన్ ... స్వామిన్
సుశీల సులభాశ్రిత పారిజాత
శ్రీ వేంకటేశచరణౌ ... శరణం ప్రపద్యే
శ్రీ వేంకటేశచరణౌ .. శరణం ప్రపద్యే ...

5 పాడినవారు : పి. బి. శ్రీనివాస్
రామకృష్ణ, రమేష్, నరసింహం

బృందం : ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవిందా
ఉత్తిష్ఠ గరుడధ్వజా
ఉత్తిష్ఠ కమలాకాన్తా
త్రైలోక్యం మంగళం కురు

పాడినవారు :
6 పి.బి. శ్రీనివాస్, రామకృష్ణ
రమేష్, నరసింహం.

బృందం : శ్రీ పద్మనాభ పురుషోత్తమ వాసుదేవా
వైకుంఠ మాధవ జనార్థన చక్రపాణి
శ్రీవత్స చిహ్న శరణాగత పారిజాత
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతం

7 పాడినవారు :
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అతను : సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ
ప్రముఖాఖిల దైవత మౌళిమణే
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయమాం వృషశైలపతే

8 పాడినవారు:
పి. బి. శ్రీనివాస్, రామకృష్ణ
రమేష్, నరసింహం.

బృందం : కమలా కుచ చూచుక కుంకుమతో
నియతారుణి తాతుల నీలతనో
కమలాయత లోచన లోకపతే
విజయీభవ వేంకట శైలపతే

9 పాడినవారు: పి.బి. శ్రీనివాస్,
రామకృష్ణ, రమేష్, నరసింహం

బృందం : శ్రీ వేంకటాద్రి శృంగాగ్ర మంగళా భరణాం ఘమ్
మంగళానాం నివాసాయ శ్రీనివాసాయ మంగళం
నిత్యాయ నిరవద్యాయ సత్యానంద, చిదాత్మనే
సర్వాంత రాత్మనే శ్రీ మద్వేంకటేశాయ మంగళం
సర్వాంత రాత్మనే శ్రీ మద్వేంకటేశాయ మంగళం

